జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శనివారం 8,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు :10

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద
- టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై..

వివరాలు 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

- పార్టీ లైన్ లోనే అందరూ పని చేయాలి
- నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలి
- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**మంగపేట, ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల కేంద్రము లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి పార్టీ లైన్ లోనే ప్రతి ఒక్కరూ పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు..

వివరాలు 2లో..





2

## రాయపర్తిలో బెల్ట్‌షాపుల జోరు..

# మందుబాబుల బేజారు

- మూడు క్వాటర్లు ఆరు బీర్లుగా సాగుతున్న వైన్స్ వ్యాపారం

**రాయపర్తి ,ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలము లో ఉన్న గ్రామాలలో తండాలలో బజారులో ఎక్కడ చూసినా బెల్ట్ షాపు లే. వైన్స్ లో దొరకని బ్రాండీ విస్కీ బీర్లు ,మందు బెల్టు షాపుల్లో ప్రత్యక్షము అవుతున్నాయి అని అనడంలో సందేహం లేదు. కిరాణా షాపులు, పాన్ షాపులలో, హొటల్లల్లో విరివిగా అమ్మకాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా సంపాదించుకుం టున్న వైన్స్ యజమానుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చూసి చూడనట్టు వ్యవహా రిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు

## ఘనంగా ఏవైఎస్ ఆధ్వర్యంలో మాతా రమాబాయి జయంతి వేడుకలు



**టేకుమట్ల ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి న్యూస్):** మండల కేంద్రం లో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో మాత రమాబాయి 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా. ఈ కార్యక్రమానికి ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్. టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంఅమలులోకి వచ్చి 75 సంవత్సరాలు మన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అద్యక్షతన ముసాయిదా కమిటీ చైర్మన్ గా బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలో 26.జనవరి.1950 న అమలులోకి వచ్చిందని చెప్పారు. రాజ్యాంగంఅమలులోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు75 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఈ రాజ్యాంగంద్వారా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పరిపాలనను కొనసాగిస్తున్నాయని అన్నారు. దేశ ప్రజలందరికి స్వేచ్ఛ సమానత్వం..

..2లో..

## వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి):** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వరెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో కలెక్టరేట్లో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్య లపై ఆరా తీశారు. ఇటీవల తాను (కలెక్టర్) స్వయంగా తనిఖీ చేసిన వసతి గృహాలు, జిల్లా ఉన్నతాధికారులు, మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ వాటిని చక్కదిద్దుకోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు

..2లో..

# రాయపర్తి లో బెల్ట్ షాపుల జోరు మందుబాబుల బేజారు

- మూడు క్వాటర్లు ఆరు బీర్లుగా సాగుతున్న వైన్స్ వ్యాపారం



**రాయపర్తి ,ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలము లో ఉన్న గ్రామాలలో తండాలలో బజారులో ఎక్కడ చూసినా బెల్ట్ షాపు లే. వైన్స్ లో దొరకని బ్రాందీ విస్కీ బీర్లు ,మందు బెల్టు షాపుల్లో ప్రత్యక్షము అవుతున్నాయి అని అనడంలో సందేహం లేదు. కిరాణా షాపులు, పాన్ షాపులలో, హెూటల్లల్లో విరివిగా అమ్మకాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా సంపాదించుకుంటున్న వైన్స్ యజమానుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చూసి చూడనట్టు వ్యవహా రిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. బాటిల్లకి స్టిక్కర్స్ వేసి న మద్యం బెల్టు షాపులకు సరఫరా చేస్తున్న వైన్స్ నిర్వాహకులు. మంచినీళ్లు దొరకని ఊర్లు ఉన్నాయి కానీ మందు దొరకని ఊర్లు లేవు ఎక్కడ అని ఆగ్రహిస్తున్న గ్రామాల ప్రజలు. సిండికేట్ అయి మందు బాబుల జేబులకు చిల్లులు పెడుతున్న వైనం.



మండల ప్రజలు, పొద్దంతా కష్టపడి పనిచేసిన ఇంటికి తీసుకుపోయేది వంద 2వందల రూపాయలు మాత్రమే. ఇలా అయితే మాకుటుంబాలు సాగడం ఎలా అని నిలదీస్తున్న మహిళలు .చుక్కలు చూపిస్తున్న రేట్లు ఒక్కో క్వాటర్ పై 20 నుంచి 40 రూపాయలు వసూలు ఒక్కో బీరుకు 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్న బెల్ట్ షాపులు యాజమానులు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఏర్పాటు చేసిన 3 వైన్ షాపులతో ప్రజలు నాన ఇబ్బందులకు గురవ ౖతున్నారు .మండలంలోని 41 గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే ఊరు ,ఊరు,వాడ, వాడ ప్రత్యక్షం అవుతున్నాయి. వైన్స్లో దొరకని మద్యం బెల్టు షాపులో విరివిగా దొరుకుతుంది అంటే అతిశయోక్తి క




# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

**తొర్రూరు, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి )** తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆర్డిఓ గణేష్ , తహసీల్దార్ శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం కేజీబీవీ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉండడం చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని పిల్లల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. మున్సిపల్ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ




కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి , కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ, హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రమాబాయి ఆశయాలను కొనసాగిద్దాం

-డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హసన్‌పర్తి, ఫిబ్రవరి–07(ప్రజాజ్యోతి):** త్యాగానికి ప్రతిరూపమై భారత దేశానికే ఆదర్శంగా అమ్మ రమాబాయి నిలిచిందని, అమ్మ ఆశయాలను,ఆలోచన విధానాలను ముందుకు తీసుకుపోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమ్మ రమాబాయి 127 వ జయంతి సందర్భంగా డిబిఎఫ్ ఆద్వర్యంలో అమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. రమాబాయి తన తొమ్మిదివ ఏటా అంబేద్కర్ ను వివాహం చేసుకోని నలుగురు కుమారులకు జన్మనిచ్చిందని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ తన ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లినపుడు తన ఖర్చులకోసం అమ్మ పస్తులుంటు తన పిల్లలకు ఆరోగ్యం భాగలేకున్న డబ్బులను పొదుపుచేసి అంబేద్కర్ కు మని ఆర్డర్ చేసి తను ఎంచుకున్న మార్గంలో పనిచేస్తూ తన ఆలోచనలో భాగమైందని అన్నారు. పౌష్టికాహారం లోపంతో చివరకు తన పిల్లలు చనిపోతున్న ఏనాడు అంబేద్కర్ ను బాధపెట్టకుండ తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన ఆశయ సాధనకోసం నిరంతరం పనిచేసిన గొప్ప మానవతా మూర్తి రమాబాయి అని అన్నారు. రమాబాయి అంబేద్కర్ త్యాగాలను ఈరోజు ప్రపంచ దేశాలలో కొనియాడటం జాతికి గర్వకారణమన్నారు. తినడానికి పౌష్టిక ఆహారం అందక కుటుంబ భారాన్ని మోయలేక ఆర్థిక స్థితిగతులతో కొట్టుమిట్టాడుతూ పిల్లలు అనారోగ్య సమస్యలవల్ల ఇబ్బందులు పడూతూ చనిపోయినా కుమిలి పొకుండా తన బాధలను మనసులో దాచుకొని చివరకు రక్త హీనత లోపంతో మరణించిన బానిస సంకెళ్ల నుండి విముక్తి కలగాలని ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని దిశా నిర్దేశం చేసి ఈదేశానికి వెలుగులు నింపిందని, అమ్మ రమబాయి వెలివాడల తొలిపొద్దుగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు చుంచు కృష్ణ, ఇసంపల్లి కిరణ్, సింగారపు మహెష్,శ్రీపతి సారయ్య, పొలెపల్లి అయిలయ్య,నందిపాక రాజు,కొమురయ్య,కనకయ్య,సందెల పొలు, స్వామి, బాపురెడ్డి, రమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం

ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, వల్లేపు భాగ్యరాజు, కార్యవర్గ సభ్యులు కౌడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏవైఎస్ ఆద్వర్యంలో మాతా రమాబాయి జయంతి వేడుకలు

సౌభ్రాతృత్వం రిజర్వేషన్లు వివిధసంక్షేమపథకాలు హక్కులు18 సంవత్సరాలు నిండిన పౌరులకు ఓటుహక్కుతో పాటుప్రతిఒక్క జీవో ఈరాజ్యాంగం ద్వారాకొనసాగిస్తున్నారని చెప్పారు. ప్రపంచ దేశాలు ఈరాజ్యాంగాన్ని ఒప్పుకున్నాయని , భారత దేశానికి దిక్సూచి అనితెలిపారు. నేటి యువత వారిని మహిళలు విద్యార్థులు బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రతో పాటు భారత రాజ్యాంగాన్నిఅద్యాయనం చేయాలని అన్నారు. మాతా రమాబాయి అంబేద్కర్ ని ఉన్నత చదువులు చదివించిప్రపంచ మేధావిని చేసిన ఘనత ఆమెదే అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది(లాయర్)గోదా భిక్షపతి,ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లాఅధ్యక్షుడు ఎలుకటి రాజయ్య,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య,జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఎమ్మార్పీఎస్ టిఎస్ మండల అధ్యక్షుడు రేనుకుంట్ల రాము, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు కోంద్ర సారయ్య,అరకొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

**మంగపేట, ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల కేంద్రము లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి పార్టీ లైన్ లోనే ప్రతి ఒక్కరూ పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ధ్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి7(ప్రజాజ్యోతి):** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో కలెక్టరేట్లో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఇటీవల తాను (కలెక్టర్) స్వయంగా తనిఖీ చేసిన వసతి గృహాలు, జిల్లా ఉన్నతాధికారులు, మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ వాటిని చక్కదిద్దుకోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హాస్టళ్ల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ చేపటడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి , డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక




**కొత్తగూడ ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):**
కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో... ఓటాయి బిఆర్ఎస్ పార్టీకి చెందిన చెన్నూరి సోమయ్య, చెన్నూరి విజయ్, పోలే రాజు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వీరిని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగలి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పెండ్యాల సారంగపాణి ఓటాయి గ్రామ కమిటీ అధ్యక్షులు,బోయినేని ప్రశాంత్ రెడ్డి కొత్తగూడ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు,నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి,మల్లెల రణధీర్ కొత్తగూడ మాజీ సర్పంచ్, తురస దామోదర్ మండల యూత్ నాయకులుచొప్పరి కుమార్ కందుల సందీప్ సోషల్ మీడియా పార్టీ ఎన్రోలర్ ఎరుకల రాజ్ కుమార్ పున్నం కుమార్, సాయి, ఎల్లయ్యభాస్కర్ రెడ్డి, వెంకటేష్, పరుషరాములు పాల్గొన్నారు.

## లాయర్ గోదా బిక్షపతిని సన్మానించిన ఏవైఎస్ నాయకులు



**టేకుమట్ల ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**
అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అనకొండ రాజయ్య ఏవైఎస్ రాష్ట్రప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రుల తిరుపతి మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన గోదా బిక్షపతిని లాయర్ పట్టా అందుకున్న సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన బిక్షపతి కూలి నాలి చేసుకుంటూ ఉన్నత చదువులు చదివి ఈరోజు లాయరు పట్టా తీసుకున్నందుకు ఎంతో సంతోషకరం అన్నారు. మనిషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలరని గోదా బిక్షపతి ని చూసి నేర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలకటి రాజయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్,యువజన సంఘం జిల్లాసహాయ కార్యదర్శి మారపల్లి కొమురయ్య,జిల్లా ప్రచారకార్యదర్శి గుర్రపు రాజేందర్,ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట్ల రాము,కోంద్ర సారయ్య, అరకొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామ అంబేద్కర్ గారి జయంతి



**గణపురం ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీజీసీజీటీఏ డైరీ ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు ఆవిష్కరించారు. టీజీసిటిజిఏ సంఘం సభ్యులైన డాక్టర్ ఆర్ కుమారస్వామి, చంద్రకళ, కవిత పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంఘం యొక్క అంతిమ లక్ష్యం విద్యార్థుల సంక్షేమంతో పాటు విద్యారంగంలో విద్యార్థి కేంద్రంగా సంస్కరణలు తీసుకురావడమేనని తెలిపారు. అధ్యాపకులు ఏ సంఘంలో సభ్యులుగా ఉన్నప్పటికీ పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతోపాటు ఉపాధి పొందే విధంగా అధ్యాపకులు కృషి చేయవలసి ఉంటుందని తెలియజేశారు. అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్ర కలిగిన ఆలయ పునర్నిర్మాణం



**నర్సంపేట/ (ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణ యందు భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నర్సంపేట యందు ఆలయ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పునః నిర్మాణ శంకుస్థాపన ఏర్పాటు చేయగా అర్చకులు ముడుంబై వంశస్థులు కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు గ్రానైట్ కళశంతో కలుషాభిషేకంలో జ్యోతి ప్రశ్నలు వెలిగిస్తూ పసుపు కుంకుమ పువ్వులు పాలు పెరుగు నెయ్యి చక్ర కనక అభిషేకా పలు అభిషేకాలు చేయగా పూర్వ గర్భ గుడి ఎదురుగా 9 ఫీట్ల భూగర్భంలో తాంత్రిక పూజా విధానంలో అలంకరించిన వెండి ప్లేటు పలు యంత్రాలతో సిబ్బందిొంచగా భూ సమర్పణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ1979 లో నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవస్థానము పునర్నిర్మాణం ముడుంబై రంగాచార్యులు పుర ప్రముఖులు డాక్టర్ ఉపేందర్ రావు వారి కమిటీ బృందం చేత 1979 లో పునః ప్రతిష్ట చేశారు అప్పటినుండి ఆలయము దినదిన ప్రవర్తమానముగా స్వామివారికి అన్ని రకాలుగా కార్యక్రమాలు జరుగుతూ అధ్యయన బ్రహ్మోత్సవాలు చేస్తూ నిత్య కళ్యాణం పచ్చుతరణంగా నాలుగు దశబ్దలపై ముడుంబై వంశస్థులు దేవాలయాన్ని కనుల పండుగగా అర్చకత్వం చేస్తూ కానీ కాకరమైన దేవాలయం పక్కన ఉన్నటువంటి వీధుల కంటే లోపటికి అవడం వలన ఆలయం కూడా జీర్ణం అవడం వలన తిరిగి ఆలయాన్ని పునర్నిర్మానం చేయాలని సంకల్పం చేసుకున్నాము. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కృషితో ప్రభుత్వ నిధులు కేటాయించగా ఒక్కరోజు పది లక్షల నగదు రూపలతో దాతలు సహకరించగా మూడు కోట్ల రూపాయల నిధితో 07 ఫిబ్రవరి 2025 శుక్రవారం రోజున దివ్య ముహూర్తం ఉదయం 11 26 నిమిషాలకి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన ముహూర్తమును ఆలయం కిక్కిరిసిపోగా భక్తుల సమూహంలో వెంకటేశ్వర స్వామి కీర్తనలతో ఘనంగా జరపడం జరిగింది ఈరోజు శంకుస్థాపన సందర్భంగా కమిటీ సభ్యులు 2010 నుండి చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి వారి బృందం సంపత్ ముడుంబై వంశస్థులు అనువంశిక అర్చకులు కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని వేద పండితులైన శ్రీధర్ ఆచార్యులు సంతోష్ కుమార్ ఆచార్యులు వేదమంత్ర పట్టణముతో ఈ కార్యక్రమాన్ని మహా వైభవముగా శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు దీనిలో భాగంగా ఈరోజు ఆలయ నిర్మాణంలో దాతలుగా ముందుకు వచ్చారు స్వామి వారి ఆలయపున నిర్మాణ లో భాగంగా పూర్వ ప్రముఖులు భక్తులు ఆలయానికి స్థలదాతలుగా ఆలయ నిర్మాణానికి ద్రవ్య దాతలుగా నిలిచి వారి యొక్క సంకల్పాన్ని చెప్పి భగవంతుని కృపకు పాత్రులవుతున్నారు. వారందరికీ కూడా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఆ తర్వాత కార్యక్రమంలో మహా అన్నప్రసాదం వితరణ జరిగినది. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నవారు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి దుబ్బా రమేష్ వేమిశెట్టి శ్రీనివాస్ వీరమనేని వెంకటేశ్వరరావుబండారి దామోదర్ దంపతులుగా మరియు శింగిరికొండ కొండ రవీందర్ చింతల నిరంజన్ రామగొని సుధాకర్ బాల్నేసర్వేశం రేమిడి కట్టయ్య అర్చకులు ముడుంబై కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు వ ా ద. ా చా ం ్య ల రామానుజాచార్యులు పాలాయి శ్రీనివాస్ ఎర్ర యాకోబు రెడ్డి నల్ల మనోహర్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు వేముల సాంబయ్య గౌడ్ ఓర్స్ తిరుపతి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరివార బృందాలు డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి అయ్యప్ప దేవాలయ, శివాంజనేయ వేణు గోపాల వెంకటేశ్వర స్వామి ద్వారక పేట ఆలయాల చైర్మన్లు శింగిరికొండ కొండ మాధవశంకర్ గుప్తా నల్ల మనోహర్ రెడ్డి గంధం నరేందర్ గుప్తా సైఫా సురేష్ చింతల కమలాకర్ రెడ్డి చెకులం కృష్ణమూర్తి ఇరుకుల్ల వీరలింగం బృందం భక్తులు మహిళలు వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు ప్రముఖ వ్యాపారవేత్తలు పలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## మొదటి బహుమతి గెలుచుకున్న బాలాజీ కాలేజ్



**నర్సంపేట (ప్రజాజ్యోతి):**
నర్సంపేటలోని జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో ఏబీవీపీ ఖేలో భారత్ విద్యార్థిని సంగం ఆధ్వర్యంలో 23-28/01/25 నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొని చాల అద్భుతంగా ఆడి మొదటి బహుమతి గెలుచుకున్న బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థు లు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ముందు ముందు ఇలాంటి గేమ్స్ లో విజయాలు సాధించాలని బిట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ,హరిహారన్, నారాయణ , ఏవో, సురేష్,స్టూడెంట్ డీన్ అఫ్ఫైర్స్,ఫణీంద్ర, పర్వేస్ మరియు పీడీ సూరయ్య తెలిపారు.

## లాయర్ గోదా బిక్షపతి ని సన్మానించిన పొన్నం బిక్షపతి గౌడ్




**టేకుమట్ల ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**
మండలంలోని రాఘవ రెడ్డిపేట గ్రామానికి చెందిన దళిత బిడ్డ గోదా బిక్షపతి లాయర్ పట్టా తీసుకున్న సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన బిక్షపతి కూలి నాలి చేసుకుంటూ ఉన్నత చదువులు చదివి ఈరోజు లాయరు పట్టా తీసుకున్నందుకు ఎంతో సంతోషకరమన్నారు. మనిషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలరని గోదా బిక్షపతి ని చూసి నేర్చుకోవాలి అని అన్నారు. నిరు పేదలకు అండగా ఉండిన్యాయమైన సమస్యల పైన నిరంతరం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్ల మల్లయ్య,ఎంఆర్పిఎస్ టిఎస్ రాష్ట్రకార్యదర్శి శాస్త్రుల తిరుపతి,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లిమల్లేష్,ఎం ఆర్పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య,అంబేద్కర్ యువజన సంఘం జిల్లాప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్,జిల్లా ఉపాధ్యక్షుడు మారపల్లి కొమురయ్య, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య, టి.ఎస్.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట్ల రాము, పార్లపల్లి కుమార్,కొండ్ర సారయ్య పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

**-బల్దియా అదనపు కమిషనర్ జోనా**

**-రూ.11,09,164 లు పన్ను చెల్లించిన కాసం ఫ్యాషన్స్ యాజమాన్యం**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):**
పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. బల్దియా పరిధి హంటర్ రోడ్ లో గల కాసం ఫ్యాషన్స్ యాజమాన్యం ఆస్తి పన్ను రూ. 11,09,164 లు పన్ను చెల్లింపుకు చెందిన చెక్ ను సదరు యాజమాన్యం శుక్రవారం అదనపు కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ జోనా మాట్లాడుతూ నగర పరిధిలోని వివిధ వాణిజ్య సంస్థలు , గృహాలు వారి ప్రాపర్టీ పన్నులు విధిగా చెల్లించి కార్పొరేషన్ కు సహకరించాలని, తద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి షెహజాది బేగం, ఆర్ ఐ లింగమూర్తి పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**నెక్కొండ ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**
నెక్కొండ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగంప్రశాంత్ నర్సంపేట ఏజీపీ బండి శివకుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి గుంటూరుపల్లి ప్రభాకర్ రావు ఇదినూరు సాయి కృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు రావుల మహిపాల్ రెడ్డి ఈదునూరి ప్రభాకర్ మొహమ్మద్ షబ్బీర్ తాటిపత్రి నాగేంద్రమ్మ, గై లక్ష్మణ్, చల్ల పాపి రెడ్డి, మెర్గు విజయ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు రాము శిరీష,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ రామారపు రాము, బక్కి నరేష్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి పోలిశెట్టి భాను ప్రకాష్ ఈదునూరు దిలీప్ చినూరి కార్తీక్ కొంగర దినేష్ బుర్గు నరేష్ బొమ్మరబోయిన రమేష్ యాదవ్,కాకర్ల నాగయ్య, అధ్యక్షులు,నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# విద్యార్థుల భవిష్యత్తుకు అపార్ ప్రధానమైనది

**- ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ**

**కొత్తగూడ ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):**
పాఠశాలలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే 'అపార్' అత్యంత ప్రధానమైనదని... మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మినారాయణ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎం ఈ వో మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి ఆధార్ తో... విద్యార్థి ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తయినపుడే... విద్యార్థికి అపార్ నంబర్ కేటాయించబడు తుందన్నారు. అదే విదంగా... విద్యార్థుల ప్రతిభకు సంబంధించిన గ్రేడింగులను సకాలంలో ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. అదే విదంగా విద్యార్థులలలో సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, ఆశ్రమ ఉన్నత బాల బాలికల ప్రధానోపాధ్యాయులు సారయ్య, రవీందర్ రెడ్డి, గాంధీనగర్ గురుకుల ప్రిన్సిపాల్ కల్పన, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్




**నర్సంపేట/(ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణ శాంతినగర్ చెందిన 1) నోముల హరిప్రసాద్ శ్రీనివాస్ ఫోటోగ్రాఫి పని చేస్తూ వచ్చే డబ్బులు తన జల్సాలకు సరిపోక సులువైన మార్గంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించాలని, ఎలాగైనా గంజాయి కొని దానిని అమ్మాలని, తన స్నేహితుడైన జక్కుల అజయ్ నర్సంపేట, ఇద్దరు చాలాచోట్ల తిరిగిన గంజాయి దొరకపోవడంతో ఒరిస్సా వెళ్లి గంజాయి తీసుకువచ్చి దాన్ని నర్సంపేటకు తీసుకువచ్చి దాన్ని అమ్మే క్రమంలో పాకాల రోడ్లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ దగ్గరలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై అరుణ్ చూసి వారిద్దరూ బైక్ వదిలిపెట్టి పారిపోవుచుండగా హరిప్రసాద్ దొరికినాడు, అతని వద్ద 3.450 కేజీ గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీన పరచుకున్నాము. గంజాయి విలువ 87,000 రూపాయలు ఉంటుంది. అజయ్ పారిపోగ, హరిప్రసాద్ ను అదుపులోకి తీసుకుని ఇద్దరి పై కేసు నమోదు చేయనైనది.
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీజీసీజీటీఏ డైరీ ఆవిష్కరణ

# రామ అంబేద్కర్ గారి జయంతి



**గణపురం ప్రజాజ్యోతి (ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలోభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ధర్మపత్ని మహాసాధ్వి మాత రమాబాయి అంబేద్కర్ గారి జయంతిని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి కష్టకాలంలో ఆయనకు అండగా నిలబడి అడుగడుగునా ఆయనకి ప్రోత్సాహాన్ని అందించిన తన జీవితంలో చివరి నిమిషాన్ని కూడా మన విముక్తి ప్రదాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవన ప్రస్థానంలో ఆటంకాలను ముళ్లను తొలగించేందుకు తనకే కాకుండా దేశానికి అత్యంత గౌరవమైన వ్యక్తిగా భావించిన మహెూన్నతమైన మహిళా శక్తి ఏ వీరనారికి తీసిపోదు వారి జయంతి సందర్భంగా స్మరించుకుందాం అన్నారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుముల ఎల్లస్వామి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బుల్లి బాబు కాంగ్రెస్ నాయకులు మామిళ్ల మల్లికార్జున్ చిలువేరు దయాకర్ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ డి పున్నం శ్రీకాంత్ రమేష్ మని సో లేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళలో నందిగామ విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



**గణపురం ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి మండలం నందిగామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా శుక్రవారం కోట గుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారికి కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల చరిత్రను వివరించారు. ఆలయ నిర్మాణం శిల్ప సంపదపై అవగాహన కల్పించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రాజకుమార్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నపై పోలీసులకు పిర్యాదు




**మొగుళ్ళపల్లి జనవరి 7(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై మొగుళ్లపల్లి రెడ్డి సంక్షేమ సంఘం,ఓసి జేఏసి నాయకులు శుక్రవారం రోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏస్సై బి.అశోక్ కు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ పీబ్రవరి 2వ తేదీన వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో నిర్వహించిన బిసి బహిరంగ సభలో తీన్మార్ మల్లన్న ఓసి సామాజిక వర్గాలపై అసభ్య పదజాలంతో మాట్లాడడం జరిగిందని పెద్దల సభలో సభ్యుడై ఉండి రాజ్యాంగంపై ప్రమాణం చేసి అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూడవలసిన బాధ్యత మరిచి కులాల మధ్య చిచ్చు పెట్టేలా రెచ్చగొడుతూ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణ పేదలకు ఇచ్చిన 10రిజర్వేషన్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా 10 రిజర్వేషన్లపై మాట్లాడడం కోర్టు ధిక్కరణ అవుతుందని రెడ్డి సామాజిక వర్గాన్ని బూతులు తిడుతూ కోర్టు ధిక్కరణకు పాల్పడిన తీన్మార్ మల్లన్న పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

# రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-రైతులకు నిరంతరాయంగా సాగునీరు అందేలా చూడాలి**
**:ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :**
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు సాగునీరు నిరంతరాయంగా అందేలా చూడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలోని 4%ా, 7ా% కెనాల్ కాల్వలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత గ్రామాలకు సాగు నీరు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాల్వల నిర్వహణలో ఉన్న లోపాలను త్వరగా సరి చేయాలని, తద్వారా రైతులకు సాగు నీరు నిరంతరాయంగా అందేలా చూడాలని సూచించారు. అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారిని ఆదేశించారు. రైతులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటిని పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని అన్నారు. అనంతరం మండలంలోని నరసింగాపురం గ్రామంలోని బయ్యన్న వాగు రిజర్వాయర్ ప్రాజెక్టును రైతులతో కలిసి సందర్శించారు. ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందుతున్న విధానాన్ని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించారు. తొర్రూరు మండలం కర్కల, పెద్దవంగర మండల ంలోని బొమ్మకల్లు, పోచారం, ఆర్ సి తండా, గ్రామాల రైతులతో నేరుగా మాట్లాడి, వారి అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. అదనంగా, ప్రాజెక్టు నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని సరిచేయడానికి సంబంధిత అధికారులతో రైతుల సమక్షంలో ఫోన్లో మాట్లాడి, పరిష్కర దిశగా కృషి చెయ్యాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం కొడకండ్ల మండల కేంద్రంలోని సీతారామ గార్డెన్‌లో జరిగిన నరసింగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుర్రం రమేష్ కుమారుడు చరణ్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీం–ర్వదించారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పై ఏసీబీ దాడులు


**-ఏకకాలంలో 4 చోట్ల సోదాలు**



**హసన్ పర్తి, ఫిబ్రవరి -07 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్(డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ నివాసంలో శుక్రవారం ఏసీబీ దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలునిర్వహించారు. ప్రస్తుతం ఆయన నివాసం ఉంటున్న హనుమకొండ జిల్లా పలివేల్పులలో పాటు హైదరాబాద్,జగిత్యాల,మెదక్ జిల్లాలలో ఆయన బంధువుల ఇండ్లళ్ళోనూ తనిఖీలు నిర్వహించారు. కాగా ఇప్పటికే పుప్పాల శ్రీనివాస్ పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. రవాణా శాఖలో డీటీసీ స్థాయి అధికారిపై ఏసీబీ దాడులు జరగడం రాష్ట్రంలో చర్చనీయాంశం కాగా, రవాణా శాఖలో కలకలం రేపుతుంది.



## చిన్నారిని ఆశీర్వదించిన యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్



**టేకుమట్ల ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**
మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన రామ ఉమా దేవేందర్ల కూతురు కావ్య సారీ ఫంక్షన్ కి టేకుమట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, హాజరై చిన్నారిని ఆశీర్వదించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులుగుగ్రపు రాంబాబు,జంగిటి రాజు,చిక్కుల్ల నరేష్, వంశీ,రాజు,అభిలాష్ పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి):**
గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ సిఈ సురేష్ కుమార్, ఎస్ఈ మల్లేష్, డీఈఈ మధు కుమార్ సూచించారు. శుక్రవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ, పెంచికలపేట గ్రామాల్లో మంచినీటి బావులు, వాటర్ ట్యాంకులు, చేతిపంపులు, పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన నీరు అందించాలని కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి బావుల్లో బ్లీచింగ్ వేయాలని, ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పనిచేయని చేతి పంపులకు మరమతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రంజిత్, పంచాయతీ కార్యదర్శులు బుచ్చిరెడ్డి, జితేందర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

**కళాకారులతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించిన కలెక్టర్ ప్రావిణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 07, ప్రజా జ్యోతి.**
హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సంగీత, నృత్య కార్యక్రమాల్ని నిర్వహించారు. త్యాగరాజ ఆరాధన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా పాల్గొని హైదరాబాద్ నుండి వచ్చిన కళాకారులతో పాటు స్థానిక కళాకారులు, కళాశాల అధ్యాపక బృందంతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించారు. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన పలువురు కళాకారులతో పాటు స్థానిక కళాకారులు పలు త్యాగరాజ కీర్తనలు ఆలపించగా కలెక్టర్ తిలకించారు. స్థానిక కళాకారులతో పాటు హైదరాబాద్ కు చెందిన కళాకారులు త్యాగరాజ కీర్తనలను ఆలపించి సంగీత అభిమా నులను అలరింపజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న కళాకారులందరికీ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులందరికీ స్వర్ణోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ నాడ్గౌడ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, అనుముల యోష, హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓని విజయ్, తదితరులతోపాటు కళాకారులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.




## గతాన్ని మరచి సత్ప్రవర్తనతో మెలగాలి

**- రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):**
వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ శుక్రవారం ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 11 మంది రౌడీషీటర్లను పిలిపించి శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ మాట్లాడుతూ రౌడీ షీటర్స్ యొక్కపిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్థులుగా తయారవుతారని అందువల్ల నేర ప్రవృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రౌడీషీటర్ గా ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. భూకబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్పు కోసం ప్రయత్నించే వారికి సమాజ సేవ చేసే అవకాశం కూడా కల్పిస్తామని, పోలీసులు రౌడీషీటర్ల నుంచి కోరుకునేది మార్పు మాత్రమేనన్నారు. తమ చుట్టు జరిగే నేరాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించే వారికి, మార్పు వచ్చిన వారికి పాజిటివ్ షీట్ ఓపెన్ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎసిపి ఎ. మధుసూదన్, ఇన్స్పెక్టర్స్ ఎస్ రాజు మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ దాడులు పిడిఎస్ బియ్యం పట్టివేత



**పరకాల, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి):**
పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా గురించి విశ్వసనీయ సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ ఏ సి పి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించగా గోవిందు సదయ్య , ధామ అనిల్ (అశోక్ లేలాండ్ వాహన డ్రైవర్) ను పరకాల మండలం పోచారం గ్రామ శివార్లలో అరెస్టు చేసి, వారి వద్ద నుండి 26 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం వాటి విలువ. 67,600/ఉంటుందని అంచనా వేశారు. అశోక్ లేలాండ్ వాహనం టీఎస్ 24 టి 1626 ను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన జె తిరుపతి, దామ విజయ్, రేకుల సాంబయ్య అను వ్యక్తులు నర్సక్క పల్లి గ్రామంలో పిడిఎఫ్ బియ్యం నిలువలు ఉన్నాయని సమాచారంతో వారి వద్ద తనిఖీలు చేయగా 60 క్వింటాల బియ్యం వాటి విలువ 1,56 వేల ఉంటుందని తెలిసింది. వారి వద్ద నుండి అశోక్ లేలాండ్ వాహనము స్వాధీనపరచుకున్నారు. విచారణలో వారు పరకాల, నడికూడ మండలలో చుట్టుపక్కల గ్రామాల నుండి పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసేవారని తేలింది. తదుపరి చర్యలు తీసుకోవడానికి నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను పరకాల పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలలో టాస్కోర్స్ సిఐ ఎస్ రాజు, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మొండ్రాయి జడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలు



**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :**
అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కొడకండ్ల మండలంలోని మొండ్రాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్ 16 విభాగం, షార్ట్ పుట్ లో వి. శ్రావణి. అండర్ 16 విభాగం లాంగ్ జంప్ లో ఎస్. గౌతమి ఎంపిక అవడం జరిగింది. ఇద్దరు విద్యార్థినిలు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 18, 19 తేదీలలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారని పాఠశాల హెడ్మాస్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. విద్యార్థినిలను హెడ్మాస్టర్ అశోక్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్, బండారి సైదులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# నిజామాబాద్ జిల్లాలో సంచార జాతి కుటుంబంపై దాడి

**- ఖండించిన సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బాణాల రాజ్‌కుమార్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
నిజామాబాద్ జిల్లా ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో విడిసి పేరుతో కొందరు వ్యక్తులు సంచార జాతి కులాల్లో భాగమైన ఓ కులమైన ఓడ్ కులానికి చెందిన కుటుంబంపై దాడి చేసి తీవ్ర దుర్భాషలాడినట్లు సంచార జాతుల ములుగు జిల్లా అధ్యక్షుడు బాణాల రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఆ కుటుంబంపై దాడి చేసి తీవ్ర దుర్భాషలాడి వారి గృహాన్ని ట్రాక్టర్ తో కూల్చివేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు రాజ్ కుమార్ మాట్లాడుతూ.. సంచార జాతుల కులాల వారిని తీవ్ర భయ భ్రాంతులకు గురిచేసి వారిపై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బాణాల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. అసలే సంచారం చేస్తూ ఊరూరు తిరుగుతూ జీవనం కొనసాగిస్తున్న మేము ఒక వద్ద గూడు చూసుకొని నివసిస్తున్నా మని. అలాంటి మాకు ప్రభుత్వం అండగా ఉండాల్సిందిపోయి, ప్రభుత్వ అండ దండలతో మా నివాసాలను కూల్చివేస్తూ మాపై దాడి చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విధంగా ఉంటే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఏవిధంగా ఉందో సంచార జాతులలో కూడా అత్యంత వెనుక బాటు అయిన సంచార జాతులపై కూడా అలాంటి ఒక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక మీదట మా సంచార జాతికులాలలో ఏ ఒక్కరిపై, ఏ ఒక్కరి ఇంటిపై దాడి జరిగిన కూడా మేము ఊరుకునేది లేదని, సంచార జాతుల కులాల జిల్లా అధ్యక్షుడిగా బాణాల రాజ్ కుమార్ హెచ్చరించారు. ఇకపై ఇలాంటి దాడులు కానీ మాజాతి బిడ్డలపై దుర్భాషలాడిన కానీ ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు.



# బైక్ అదుపుతప్పి ఒకరి మృతి



**చిట్యాల, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని ఐఓసీ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న చెవుల శ్రీనివాసరావు 24 బైక్ అదుపుతప్పి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ లో ని పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి చెందిన చెవుల శ్రీనివాస్ 24 పని నిమిత్తం స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. గురువారం సుమారు సమయం రాత్రి పది గంటల 20 నిమిషాలకు చిట్యాల చౌరస్తా కు వెళ్లి వస్తుండగా మార్గమధ్యలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బైక్ అదుపు తప్పి కిందపడి తలకు బలమైన దెబ్బలు తగలడంతో అక్కడికక్కడే మరణించినట్లు మృతుడి చిన్నమ్మ చెవుల ఝాన్సీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతుడి తల్లి 4 నెలల క్రితమే మరణించగా ఒక చెల్లి నాన్న ఉన్నారు. చెవుల శ్రీనివాస్ అకాల మరణం పట్ల తోటి సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు.


# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**మరిపెడ, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోనీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం బంగ్లా)లో ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఉదయం ఆలయంలో జరిగింది. ఆలయ శాశ్వత చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వైస్ చైర్మన్ నూకల అభినవ్ రెడ్డి, ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి, కార్యదర్శి మరియు కోశాధికారి ఉల్లి శ్రీనివాస రావు, కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వర్ రావు, వెంపటి, వెంకటేశ్వర్లు, బోనగిరి సత్య నారాయణ, వెంపటి. కృష్ణమూర్తి, మచ్చా వెంకట నర్సయ్య, బోడ రూప్ల నాయక్, వెరమరెడ్డి నర్సింహారెడ్డి, తల్లాడ మురళి, ఉప్పల కృష్ణ మూర్తి, కొంపెల్లి. వేణుగాపాల్ రెడ్డి, గుండగాని బాబురావు, గూడూరు నాగేశ్వర్ రావు, వుల్లి విద్యారాణి, బూరుగు దిలీప్ కుమార్ చే ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రామసహాయం సురేందర్ రెడ్డి నిర్ణయం మేరకు కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామనీ తెలిపారు.



# చల్లా పరామర్శ




**పరకాల, ఫిబ్రవరి 07, (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది. శుక్రవారం రోజున వారి స్వగ్రామమైన జాఫర్ గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరూరి రమేష్ ను పరామర్శించి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నాయకులు జక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**- పాలకుర్తి సీఐ: మహేందర్ రెడ్డి**



**పాలకుర్తి / కొడకండ్ల, జనగామ ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :**
విద్యార్థినిలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పాలకుర్తి సీఐ జి. మహేందర్ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవార సీఐ. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీలకు బాలిక సాధికారత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు సైబర్ సెక్యూరిటీ పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థినులు చదువుల పట్ల ఆసక్తి పెంచుకొని, చదువులో రాణించి, ఉన్నత చదువులు చదివి వారి లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు తెలియజ శారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ప్రొబెషనరీ ఎస్ఐ రాజేందర్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, డాక్టర్ స్వప్న, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**- మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేసిన ఎంఆర్పీఎస్ నాయకులు**

**మంగపేట, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి ):**
ఎస్సి వర్గీకరణ లో మాదిగ సామజిక వర్గానికి నాణ్యమైన 11శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంఆర్పీ ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణ నివేదికను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వ చర్యలను స్వాగతి స్తున్నాం అనిఅన్నారు. రెండువేల పదకొండు జనాభా లెక్కల ప్రకారం మాదిగ సామజిక వర్గానికి 11 శాతం రిజర్వేషన్ రావాలి కానీ 9 శాతం ఇచ్చారు అని ఏ లెక్కన ఇచ్చారు? జనాభా ప్రాతిపదికన 1527143గా ఉన్న మాల సోదర్లకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు అని ఇదే లెక్కన మాదిగ సామజిక వర్గ ప్రజలు 33.33లక్షమంది ఉన్నం దున మాకు 11 శాతం రిజర్వేషన్ రావాలి కదా కానీ 9శాతం ఇచ్చారు అని అన్నారు. అందరిలో అడ్వాన్స్ గా పంబల కులాన్ని గ్రూప్ ఏ లో చేర్చారు. వీరి జనాభా వేయి మంది కాగా వంద మంది ఉద్యోగులు ఉన్నారు డక్కల కులంలోని రెండువేల ఐదు వందల యాభై ఎనిమిది మందిలో వీరికి ఒక్క ఉద్యోగం లేదు ఇలాంటి వారు ఉన్న గ్రూప్ లో అడ్వాన్సుగా ఉన్న పంబల కులాన్ని ఎలా చేర్చారు? గతం లోబి గ్రూప్ లోని బుడగ జంగాల జనాభా లక్ష పదకొండు వేల ఏడువందల పదిగా ఉంది వీరిని గ్రూప్ బి లో పెడితే 12శాతం రిజర్వేషన్ దక్కాలి కానీ మాదిగ సామజిక వర్గాన్ని తగ్గించే కుట్రలో భాగంగా వీరిని ప్రత్యేకంగా గ్రూప్ ఏ లో చేర్చారు అని అన్నారు. ప్రభుత్వం వీటినన్నిటిని సవరించి మాదిగలకు రావలసిన 11 శాతం రిజర్వేషన్ మాకు కల్పించాలనిప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి సురేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ మొదటి తరం నాయకులు వెంపెల్లి సమ్మయ్య మాదిగ, ఎల్పిముత్యాలు మాదిగ, గొనె నగేష్ మాదిగ.

# ఆరూరి ని పరామర్శించినబి ఆర్ ఎస్ నాయకులు

**హసన్ పర్తి, ఫిబ్రవరి-07(ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ గత ఐదు రోజుల క్రితం పరమపదించగా ఈరోజు బిఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు చాతల్ల వేణుగోపాల్ వారి స్వగ్రామమైన ఉప్పుగల్లు వెళ్లి ఆరూరి వెంకటమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.




పుల్ల శాంతి కుమార్, బోడ బాబు, పుల్ల నవీన్ పాల్గొన్నారు.

# వరంగల్లో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్




**వరంగల్ ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి ):**
తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా కృషి చేస్తుంది ఈ మేరకు అన్ని రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది రవాణా సౌకర్యాలపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం రైల్వే లైను రోడ్డు మార్గాల నిర్మాణంపై కసరత్తు చేస్తుంది మరోవైపు మామునూరు ఎయిర్పోర్ట్ పనుల్లో వేగం పెంచింది ఇక వరంగల్లో వైద్య రంగాన్ని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుంది ఈ క్రమంలోనే వరంగల్లో హెల్త్ సిటీగా మార్చాలని ఉద్దేశంతో నగరంలోని సెంట్రల్ జైలు స్థలం నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు వేగం పెంచింది గత ప్రభుత్వం హయాంలో 2021 జూన్ 21న మొదలుపెట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం వేగంగా సాగుతోంది భవన నిర్మాణం ఇప్పటికే ప్రస్తుతం లోపల అత్యవసర సేవలు 12 అంతస్తులోని పడకలకు ఆక్సిజన్ ఫైర్ సెంట్రల్ ఏసి లైన్ విద్యుత్ నీటి పైపులు క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేకంగా బంకర్లు నిర్మాణం ఆపరేషన్ థియేటర్ నిర్మాణం అందులోని అన్ని అనగా ఆక్సిజన్ ఫైర్ ఏసీ విద్యుత్ నీరు సరఫరా సంబంధించిన అనుసంధాన పనులు జరుగుతున్నాయి అయితే ఈ నెలలోగా ఆసుపత్రి నిర్మాణం పనులపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తు న్నట్లు నోడల్ అధికారి ఎం జి ఎం ఇంచార్జ్ డాక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**మరిపెడ,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):**
మరిపెడ మండల కేంద్రంలోని ఆర్జేఆర్ఎం డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి బ్లాక్ స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ ఆఫీసర్ దొడ్డ సైదులు పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగామాట్లాడుతూ విద్యార్థులు క్రీడారంగంలో అత్యున్నత స్థాయిని చేరుకోవాలంటే మంచి నైపుణ్యం,శారీరక దృఢత్వం కలిగి ఉండాలని వారు అన్నారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ బానోతు లక్పతి మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం ఇలాగే ప్రతి సంవత్సరం కూడా వారు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వీరన్న నాయక్,యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధరావత్ రాజేందర్ నాయక్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వీరన్న,దేవేందర్, నరేందర్,సురేష్, రాజా,ఉపేందర్, ప్రియాంక,భార్గవి,అనిత మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రీ.శే.కందగట్ల లక్ష్మీ కుటుంబ సభ్యులను పరామర్శించిన "కూడా చైర్మన్" ఇనగాల



**సంగెం,(ప్రజాజ్యోతి):**
గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సంగెం గ్రామ మాజీ సర్పంచ్ నరహరి తల్లి కందగట్ల లక్ష్మి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు,మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్,మునుకుంట్ల కోటేశ్వర్,బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రవి,సీనియర్ నాయకులు పులి సాంబయ్య,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్,ఆగపాటి రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల మోహన్,నల్లతీగల రవి,ఉన్నారు

## బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో



**నర్సంపేట/(ప్రజాజ్యోతి):**
మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని బాలికల పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పిల్లల మానసిక ఉల్లాసం కోసం ఆటల పోటీలు జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాఠశాల యాజమాన్యం సహకారం తో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ మధురిమ గారు హాజరై ఆటల పోటీలు ప్రారంభించి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కాంతారావు, సూపర్వైజర్ రమా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మిర్చిరైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**తొర్రూరు, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):**
ఆరుగాలం కష్టపడుతున్న రైతు తమ పంటను మార్కెట్ తీసుకోపోతే సరైన రేటు లభించడం లేదని అఖిలభారత ఐక్య రైతు సంఘం (కేఐయుకెఎస్) తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జక్కుల యాకయ్య అన్నారు. సంఘం డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం తొర్రూరులోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగింది. డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల రాములు అధ్యక్షత వహించగా యాకయ్య మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టిన మిర్చి రైతులు నేడు కనీసం మద్దతు ధర లభించక దిక్కు దోచని స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇదే నెలలో మిర్చికి క్వింటాల్ 21 వేలుఉండగా నేడు 12వేలు కూడా పలకటం లేదని అన్నారు. వ్యాపారస్తులు రేట్లు తగ్గించి రైతులను వారి శ్రమను దోచుకుంటుంటే సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దొంగ నిద్ర నటిస్తుందని అన్నారు. విత్తనం నుండి



మొదలుపెడితే పంటలు వచ్చేవరకు రాత్రి పగలు తేడా లేకుండా రైతు వారి కుటుంబం శ్రమచేసి పంటలను ఉత్పత్తి చేస్తే పెట్టిన పెట్టుబడి రాకపోవడం సరికాదని అన్నారు. అనేక నకిలీ విత్తన, పురుగుమందుల కంపెనీలు రైతులను దివాళా తీయిస్తుంటే ప్రభుత్వ శాఖలు పట్టించుకోవటం లేదని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని హామీ ఇచ్చిన మోడీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి గింజ వరకు కొంటూ బోనస్ యిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుల గురించి ఎందుకు పట్టించుకోవటం లేదని అన్నారు. వ్యాపారస్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే వ్యవసాయ,మార్కెట్ శాఖలు పంట తెచ్చిన రైతుకు మార్కెట్లో సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని వారన్నారు. మిర్చి రైతుకు సరైన మద్దతు ధర లభించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని యుద్ధ ప్రాతిపదికలో మిర్చి రైతులకు తగు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు గద్దల వెంకటయ్య,గజ్జి యాకయ్య, దొడ్డ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఫిబ్రవరి 7, (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య కూతురు జ్యోతిర్మయి – సందీప్ ల నిశ్చితార్థం వేడుకలో శుక్ర వారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి,పూస మధు,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి




**మరిపెడ,ఫిబ్రవరి07 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో ఆరులైన పేదలందరికీ వృద్ధాప్య వితంతు, వికలాంగుల,వృత్తిదారుల పెన్షన్లు తక్షణమే మంజూరు చేసి పేదలని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండలం తాళ్లఉకల్లు గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం రాజన్న మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్లు కొత్తవి మంజూరు చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు కౌలు రైతుల రుణాలు దళితులకు అంబేద్కర్ అబయ హస్తం క్రింద 12 లక్షలు భూమి లేని వ్యవసాయ కార్మికులకు వేట 12000 ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని రాజన్న డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారి ఆందోళన పోరాటాలు చేస్తామని వారన్నారు. కలం చర్ల ఐలయ్య మల్లయ్య నాగమ్మ వీరమ్మ గంగమ్మ లచ్చమ్మ రాములమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి

**- పార్టీ సభ్యత్వం రద్దు చేసిన మండల పార్టీ.**



**రాయపర్తి ,ఫిబ్రవరి 7,(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలో భాగంగా పార్టీ అధిష్టానం మేరకు పార్టీ నుండి బహిస్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.అర్. ఏస్. జిల్లా పార్టీ నాయకులు ఎస్. అర్. అర్. ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, భాషబోయిన సుధాకర్, బండి రాజబాబు పాల్గొన్నారు.

## పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

**మహాముత్తారం,ఫిబ్రవరి 7. (ప్రజాజ్యోతి):**
మండల పాస్టర్ల నూతన కమిటీ ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులు సుందరావు ప్రెసిడెంట్ తిమోతిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పని చేస్తున్న సేవకుల క్షేమాభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపారు. నూతన కమిటీలో వైస్ ప్రెసిడెంట్ సామ్యూల్ సెక్రటరీ రాజ్ నాయక్ జాయింట్ సెక్రెటరీ అభిషేక్ ట్రెజరర్ క్రీస్తు దాస్ ఈసీ



మెంబర్స్ జీవన్ జెకర్యాలు ఎన్నికయ్యారు.